8.11.2005

## "5 రూపాయలతో సహా, ఏ నాణేలకు కొరత లేదు"
## భారతీయ రిజర్వు బ్యాంకు

ఐదు రూపాయల నాణేల కొరత దృష్ట్యా, భారతీయ రిజర్వు బ్యాంకు ఐదు రూపాయల నోట్లు ముద్రించే ఆలోచనలో ఉన్నట్లు వచ్చిన వార్తలు బ్యాంకు దృష్టికి వచ్చాయి. ఐదు రూపాయల నాణేలతో సహా, ఏ రకమైన నాణేలకు రిజర్వు బ్యాంకుల కార్యాలయాల వద్ద గానీ, బ్యాంకుల వద్ద గానీ కొరత లేదని బ్యాంకు స్పష్టం చేసింది. ప్రజలు తమకు కావల్సిన నాణేలను సంబంధిత బ్యాంకుల వద్ద, రిజర్వు బ్యాంకు కార్యాలయాలలోనూ మార్పిడి చేసుకోవచ్చును. బ్యాంకు గోడౌన్లలో వివిధ చిల్లర నాణేల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని బ్యాంకు తెలియచేస్తోంది. కనుక ఐదు రూపాయల నోట్లను పునర్ముద్రించే యోచన లేనే లేదు.

**పి.వి. సదాశివ్**
మేనేజర్

పత్రికా ప్రకటన  : 2005 - 2006/556